క్లుప్తంగా

విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుంది



మాట్లాడుతున్న డీఈవో రాము

జగిత్యాల: రోబోటిక్స్ శిక్షణ వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని డీఈవో రాము అన్నారు. బుధవారం సోహమ్ అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రోబోటిక్స్‌పై శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ, ఇందులో 1310 మంది విద్యార్థులు పాల్గొని రోబోటిక్స్‌కు సంబంధించిన ప్రాథమిక సూత్రాలు నేర్చుకున్నారన్నారు. ఈ శిక్షణ వల్ల విద్యార్థులకు మున్ముందు ఎన్నో ఉపయోగాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో జిల్లా విజ్ఞాన అధికారి రాజశేఖర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణ ప్రారంభం



రోబోటిక్స్ శిక్షణ తరగతులలో విద్యార్థులు

ధర్మపురి: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు రోబోటిక్స్‌పై శిక్షణ తరగతులను బుధవారం ప్రారంభించారు. విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌స్ట్రక్టర్స్ సంతోష్ రోబోటిక్స్ ఆఫ్ అకడమిక్స్ (రియా) కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలల్లో రోబోటిక్స్ శిక్షణ తరగతులు విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా విద్యాధికారి రాము, జిల్లా విజ్ఞానాధికారి రాజశేఖర్, హెచ్‌ఎం కొలిచాల శ్రీనివాస్ తదితరులు కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు.

ఎరువుల గోదాంను సందర్శించిన నాబార్డు బృందం

మేడిపల్లి: మండలంలోని దమ్మన్నపేట సహకార సంఘం గోదామును బుధవారం నాబార్డు బృందం సభ్యులు సందర్శించారు. సొసైటీ నుంచి ఎంత మంది రైతులు లబ్ధి పొందుతున్నారు.. రైతుల సౌకర్యం కోసం ఎటువంటి ఎరువులను గోదాంలో అందుబాటులో ఉంచుతున్నారు అనే విషయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీడీఎం దిలీప్ చంద్ర, డైరెక్టర్ ఆఫ్ మిల్లెట్ డెవలప్‌మెంట్ జైపూర్ రాజస్తాన్ స్టేట్ ఇన్‌చార్జి డాక్టర్ సురేశ్ కుమార్ యాదవ్, కరీంనగర్ సహకార బ్యాంక్ అధికారి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

పెగడపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు వోరుగంటి రమణారావు అన్నారు. మండలంలోని అయితిపల్లిలో బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పాలనలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, గంగాధర్, విజయ్‌యాదవ్, సంజీవరెడ్డి, జానీపాషా, కొండయ్య, శ్రీనివాస్, చందు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో రాఖీ వేడుకలు



స్వీట్లు పంపిణీ చేస్తున్న కాంతకుమారి

గొల్లపల్లి: మండల కేంద్రంలోని కేజీబీవీలో బుధవారం ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు, వన మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి సతీమణి కాంతకుమారి విచ్చేసి విద్యార్థినులతో కలిసి మొక్కలు నాటి, రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. అలెగ్జాండర్ రాజుగా పాలిస్తున్న కాలంలో పురుషోత్తముడితో యుద్ధం చేస్తున్నప్పుడు పురుషోత్తముడు భార్య తమను రక్షించాలని విద్యార్థినులకు రక్షాబంధన్ గొప్పతనం,వృక్ష సంపద, విద్య, క్రీడల ప్రాముఖ్యత, భవిష్యత్తులో వాటి వల్ల కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఎస్‌వో పద్మ, బోధన, బోధనేతర సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



మెట్‌పల్లిలో నివాళి అర్పిస్తున్న అధికారులు



జగిత్యాలరూరల్: నివాళి అర్పిస్తున్న ఏవో, పోలీసులు



రాయికల్: నివాళి అర్పిస్తున్న ఎంపీడీవో, సిబ్బంది

జయశంకర్ సార్‌కు నివాళి



పెగడపల్లి మండల పరిషత్‌లో అధికారుల నివాళి



మెట్‌పల్లిలో నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే,నాయకులు

జగిత్యాలక్రైం/మెట్‌పల్లి/రాయికల్/మల్లాపూర్/మల్యాల/పెగడపల్లి/మెట్‌పల్లి రూరల్/ఇబ్రహీంపట్నం/వెల్గటూర్/కొడిమ్యాల: తెలంగాణ సిద్ధాంతకర్త దివంగత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రం,పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని, ఆయన తెలంగాణ కోసం చేసిన పోరాటం గొప్పదని కొనియాడారు.

పదోన్నతుల కౌన్సెలింగ్ మాన్యువల్‌గా నిర్వహించాలి

కథలాపూర్: ఉపాధ్యాయుల పదోన్నతుల కౌన్సెలింగ్ మాన్యువల్ పద్ధతిలో నిర్వహించాలని ఎస్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు మచ్చ శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం సంఘం సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతుల పోస్టుల సంఖ్య ప్రతీ సబ్జెక్టులో 15 కు మించి లేవని, గంటకు ఒక సబ్జెక్ట్ చొప్పున మాన్యువల్ పద్ధతిలో పూర్తి చేయవచ్చన్నారు. ఆన్‌లైన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తే పదోన్నతులు ఇష్టంలేని ఉపాధ్యాయుల వల్ల పోస్టులు ఖాళీ ఏర్పడే ప్రమాదముందన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నల్ల రాజ్ కిరణ్, అందె రాజశేఖర్, శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్జీటీలకు ప్రమోషన్ కల్పించాలి

పెగడపల్లి: ఎస్జీటీలకు ప్రమోషన్ కల్పించాలని జిల్లా ఎస్జీటీ యూనియన్ ప్రధాన కార్యదర్శి వ్యాస సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఎస్జీటీ యూనియన్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఓటుహక్కు కల్పించక పోవడం బాధాకరమన్నారు. బీఎడ్, డీఎడ్ వారితో కామన్ సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి గోన సత్యం, రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు, మండల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపీవోగా సురేశ్ రెడ్డి

సారంగాపూర్: మండల పంచాయతీ అధికారి (ఎంపీవో)గా పి. సురేష్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గొల్లపల్లి మండల ఎంపీవోగా ఉన్న సురేష్‌రెడ్డి బదిలీపై సారంగాపూర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీవోను ఎంపీడీవో గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది సన్మానించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మెట్‌పల్లి: పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాలలో హిరోషిమా డేను పురస్కరించుకుని బుధవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్‌రావు, సాంబారి ప్రభాకర్, ఇల్లెందుల శ్రీనివాస్, జోగ జగదీశ్వర్, ఆల్‌రౌండర్ గంగాధర్ తదితరులున్నారు.

ఇప్పపెల్లిలో ఒకరిపై హత్యాయత్నం

కథలాపూర్: మండలంలోని ఇప్పపెల్లికి చెందిన మోత్కురి పెద్ద భూమయ్యపై అదే గ్రామానికి చెందిన ముస్కెం రాజం హత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. పోలీసులు, గ్రామస్తులు వివరాల ప్రకారం... ఇప్పపెల్లి గ్రామ శివారులో పలువురి రైతుల వ్యవసాయ భూముల రోడ్డును రాజం కబ్జా చేసిన విషయంలో వివాదం జరుగుతోంది. బుధవారం ఉదయం మోత్కురి పెద్ద భూమయ్య పని నిమిత్తం గ్రామశివారులోకి వెళ్తుండగా, ముస్కెం రాజం కర్రతో పెద్దభూమయ్య తలపై, వీపు భాగంలో దాడి చేశారు. పెద్ద భూమయ్య తీవ్రగాయాలపాలై అక్కడే పడిపోయారు. పెద్దభూమయ్యను గ్రామస్తులు చికిత్స నిమిత్తం కోరుట్ల పట్టణంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్సకోసం కరీంనగర్‌కు తరలించారు. సంఘటన స్థలాన్ని కోరుట్ల ఎస్సై చిరంజీవి పరిశీలించారు. రాజంపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

టిప్పర్ పట్టివేత

కొడిమ్యాల: మండలంలోని నమిలకొండ గ్రామ శివారులో ఎటువంటి అనుమతులు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో యథేచ్ఛగా మట్టి తవ్వి తీసుకుని వెళుతున్న టిప్పర్ ను రెవెన్యూ అధికారులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనుమతులు లేకుండా మట్టిని తవ్వి తీసుకుని వెళ్లే వాహనాలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కిరణ్ తెలిపారు

రజక సంఘం భవనానికి భూమిపూజ

కథలాపూర్: మండలంలోని దూలూర్‌లో రజక కుల సంఘం భవనానికి మండల బీజేపీ నాయకులు బుధవారం భూమిపూజ చేశారు. సంఘం భవనం కోసం కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ ఎంపీ కోటాలో నిధులు రూ. 3 లక్షలు మంజూరు చేసినట్లు బీజేపీ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి, నాయకులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల కోసం ఒకరోజు నిరాహార దీక్ష

కొడిమ్యాల: బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో వివిధ కులాల నాయకులు, నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఒక రోజు నిరాహార దీక్ష చేశారు. బింగి మనోజ్, బల్ల అంజయ్య, ఎండీసలావుద్దీన్, మచ్చ రాజు, భోగ రాకేశ్ దీక్షలో పాల్గొన్నారు. దీక్షలో పాల్గొన్న నేతలకు నారాయణ, పులి వెంకటేశ్, జీవన్ రెడ్డి, మల్లేష్ యాదవ్ తదితరులు సంఘీభావం తెలియజేశారు.

వంద శాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి



మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో గౌతమ్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: మహిళలు తలచుకుంటే నిరక్షరాస్యులను 100 శాతం అక్షరాస్యులుగా చేయవచ్చని జెడ్పీ సీఈవో గౌతమ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, మండల వీవోఏల సమావేశంలో మాట్లాడారు. మండలంలో 1900 మంది నిరక్షరాస్యులు ఉన్నారని వీవోఏలు వారికి చదువు నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్ది మండలాన్ని ఆదర్శంగా నిలపాలని కోరారు. మహిళలు ముందుకు వస్తే దాతల సహకారంతో పలకలు, పుస్తకాలు అందిస్తామని తెలిపారు. గ్రామంలో 200 యూనిట్లు దాటిన విద్యుత్ వినియోగదారులను గుర్తించి సోలార్ విద్యుత్ వాడే విధంగా ప్రోత్సహించాలన్నారు. మహిళా సంఘాల ద్వారా రుణాలు పొంది చిన్న చిన్న వ్యాపారాలు చేయవద్దని, రైస్‌మిల్, రొయ్యల పెంపకం లాంటి వ్యాపారాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎండీ సలీం, ఏపీఎం శంకర్, ఏపీవో కొమురయ్య, వీవోఏ త్రివేణి, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్సై రవికిరణ్

జగిత్యాల: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఎస్సై రవికిరణ్ అన్నారు. బుధవారం సైబర్ నేరాలపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అలియా మక్సూద్, ప్రోగ్రాం అధికారి తిరుపతిరెడ్డి, తిరుపతి, రిజ్వానా, మురళీ పాల్గొన్నారు.

మెట్‌పల్లి: సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై కిరణ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యావంతులే ఎక్కువగా సైబర్ నేరాల బారిన పడి మోసపోతున్నారన్నారు. అవగాహన పెంచుకుంటే వాటి బారి నుంచి తప్పించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ఉపన్యాసకులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

సారంగాపూర్: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీవో గంగాధర్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులతో వెంటనే పనులు ప్రారంభించి, పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీవో సురేష్‌రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

రాయికల్: మండలంలోని ఇటిక్యాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలేటి జలేందర్‌రెడ్డి, నాయకులు ఆదిరెడ్డి, శేఖర్, గంగాధర్, రాజిరెడ్డి, స్వామి, లక్ష్మణ్, హన్మండ్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్:సారంగాపూర్ మండల కేంద్రంతో పాటు, రంగపేటలో, బీర్‌పూర్ మండలం తాళ్లధర్మారం గ్రామంలో అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్ తదితరులు ఉన్నారు.

పల్లెపల్లెకూ కాంగ్రెస్

కొడిమ్యాల: మండలంలోని నల్లగొండ, నమిలికొండ, తుర్కాశినగర్ గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమం నిర్వహించి కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ బండ రవీందర్ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

317 జీవో బాధిత టీచర్లకు న్యాయం చేయాలి

కథలాపూర్: 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు ప్రభుత్వం న్యాయం చేయాలని తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింబగిరి స్వామి, జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య డిమాండ్ చేశారు. మండలంలోని సిరికొండ, కథలాపూర్, బొమ్మెన, తాండ్ర్యాల, పోతారం, దుంపేట, దూలూర్ గ్రామాల్లో బుధవారం సంఘం సభ్యత్వాన్ని ఉపాధ్యాయులతో చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 317 జీవో కారణంగా చాలా మంది ఉద్యోగ ఉపాధ్యాయులు జిల్లాలు మారి కుటుంబాలకు దూరంగా ఉంటున్నారన్నారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర నాయకుడు వంతడుపుల రవికుమార్, జిల్లా నాయకులు చంద్రశేఖర్, శివప్రసాద్, రమేశ్, నాగరాజు, కిష్టయ్య పాల్గొన్నారు.

రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ధర్మపురి: రైతులు వ్యవసాయ పనుల కోసం తక్కువ వడ్డీతో తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ధర్మపురి పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ధర్మపురిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం 1109 మంది రైతులకు రూ. 6,94,521 లక్షల విలువ గల చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శేర్ల రాజేశం, డైరెక్టర్లు, సీఈవో అయ్యోరి రాజేశ్ పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

మల్లాపూర్: అనారోగ్యంతో తమ మిత్రుడు మృతి చెందగా, బాధిత కుటుంబానికి పూర్వవిద్యార్థులు అండగా నిలిచారు. మండలంలోని మొగిలిపేట జెడ్పీహెచ్‌ఎస్ పదోతరగతి 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ మిత్రుడు బొల్లి అరుణ్‌కుమార్ మృతి చెందగా, బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తలా కొంత జమ చేసి రూ.45,500 ఆర్థికసాయం అందించారు. భవిష్యత్తులోనూ ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్వకర్మల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి

మల్లాపూర్: విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి అన్నారు. బుధవారం మల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విశ్వకర్మ సంఘం సమావేశంలో అఖిలపక్ష నాయకులతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదప్రజల అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొమ్ముల శరత్‌గౌడ్, వీడీసీ చైర్మన్ సంగ గంగరాజం, బీఎస్ఎస్ మాజీ చైర్మన్ నిరంజన పురం రవీందర్, బీజేపీ జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మీ, విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు మానాల నాగయ్య, తదితరులు, సభ్యులు పాల్గొన్నారు.



గోదారి ఇలా... స్నానాలు చేసేదెలా?

వెల్గటూర్: కోటిలింగాల కోటేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే పుష్కర ఘాట్‌ల వద్ద చెత్తా చెదారంతో పరిసరాలన్నీ దుర్గంధంతో నిండిపోయి భక్తులు స్నానాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భక్తులు విడిచిన బట్టలు పడేయడానికి చెత్తకుండీలు ఏర్పాటు చేయడం, చెత్తా చెదారం పడేయకుండా సూచికలు ఏర్పాటు చేయడం లాంటి చర్యలు తీసుకుని ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉండేలా, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన



అల్లీపూర్‌లో గర్భిణులకు సీమంతం చేస్తున్న అంగన్‌వాడీలు

రాయికల్/మల్లాపూర్/కథలాపూర్/ఇబ్రహీంపట్నం/సారంగాపూర్/బుగ్గారం: తల్లి పాలే బిడ్డకు అమృతమని అధికారులు అన్నారు. పలు మండల కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, తల్లిపాలు, ముర్రుపాల విశిష్టత గురించి వివరించారు. కార్యక్రమంలో బాలింతలు, గర్భిణులు, మహిళలు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

జగిత్యాల: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని జగిత్యాల టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగేందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుని జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లో కార్యాలయంలో కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరదకాలువకు నీరు విడుదల చేయాలి

జగిత్యాల: కథలాపూర్ మండలం నుంచి పోయిన వరదకాలువలో ప్రస్తుతం నీరు ఎండిపోయాయని, దీంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయని కథలాపూర్ మండల రైతులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఆ పరిధిలో మొక్కజొన్న, వరిపంటలు వేశామని, నీరు లేకపోవడంతో ఎండిపోతున్నాయని, నీరు విడుదల చేసి పంటలను కాపాడాలన్నారు. కార్యక్రమంలో మండల రైతులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో మాక్ పోలింగ్

మెట్‌పల్లి రూరల్: మెట్‌పల్లి మండలం మేడిపల్లి శివారులోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో బుధవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకులకు రూ.10 వేల వేతనం ఇవ్వాలి

కథలాపూర్: మధ్యాహ్న భోజన నిర్వాహకులకు నెలకు రూ. 10 వేలు వేతనం ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం కథలాపూర్‌లో మధ్యాహ్నభోజన నిర్వాహకులు ఆయనను కలిసి సమస్యను వివరించారు. కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. నిర్వాహకుల సమస్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు.

సుష్మాస్వరాజ్‌కు నివాళి

జగిత్యాలటౌన్: తెలంగాణ ఏర్పాటుకు పార్లమెంట్ సాక్షిగా మద్దతు ప్రకటించి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు బాటలు వేసిన సుష్మాస్వరాజ్ తెలంగాణ చిన్నమ్మగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని భారత్ సురక్షా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు అన్నారు. సుష్మాస్వరాజ్ వర్ధంతి సందర్భంగా బుధవారం తహసీల్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, బండి సత్యనారాయణ, దొనకంటి రాజేశ్వర్, వేముల దేవరాజం తదితతరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు విద్యార్థుల ఎంపిక

కోరుట్ల: పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు మెట్‌పల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో పాల్గొని తెలంగాణ 4వ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారని కరస్పాండెంట్ వెంకటేష్ బుధవారం తెలిపారు. 9 వ తరగతి విద్యార్థి తేజస్విని కిడ్స్ జువెలిన్ త్రోలో, 5వ తరగతి విద్యార్థిని శాన్విక బ్రాడ్ జంప్‌లో ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

హర్‌ఘర్ తిరంగా విజయవంతం చేయాలి

కోరుట్ల: దేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న నిర్వహించే హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు అన్నారు. పట్టణంలోని పద్మశాలీ భవనంలో నిర్వహించారు. ప్రతీ గ్రామంలో బూత్‌లో తిరంగా కార్యక్రమం నిర్వహించి, ప్రతీ ఇంటిపై జాతీయ జాతీయ జెండా ఎగురవేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేశ్, పార్లమెంట్ కో కన్వీనర్ సదాశివ్, తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

కోరుట్ల రూరల్: బడీడు పిల్లలందరినీ గుర్తించి బడి బయట ఉన్న పిల్లలను తప్పనిసరిగా బడిలో చేర్పించాలని ఎంపీడీవో ఓదెల రామకృష్ణ అన్నారు. మండలంలోని సంగెం గ్రామానికి చెందిన బడీడు పిల్లలు ఇద్దరు కోరుట్ల నుంచి సంగెం వెళ్లే దారిలో వాళ్ల అమ్మమ్మ, తాతయ్యతో మొక్కజొన్న కంకులు విక్రయిస్తున్నారు. వారిని చూసిన ఎంపీడీవో వాళ్లను పాఠశాలలో చేర్పించాలని కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎంపీడీవో ఆదేశాలతో కార్యదర్శి శేఖర్ పిల్లలు జాప్రియ, అర్జున్‌రాజ్‌లను బుధవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు.

ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

సంగెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో రామకృష్ణ పరిశీలించారు. ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచి బిల్లులు పొందాలని పేర్కొన్నారు.

సమాచారం..

దరఖాస్తులు ఆహ్వానం

మల్యాల: మండలంలోని నూకపల్లి మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలో 2025 విద్యా సంవత్సరానికి మిగిలిన 20 సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు మోడల్ స్కూల్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

మల్యాల: మల్యాల విద్యుత్ సబ్‌స్టేషన్ పట్టణ పరిధిలో గురువారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నామని ఏఈ దయానంద్ తెలిపారు.